నవోదయ విద్యాలయలో మాక్ పార్లమెంట్

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక జవహర్ నవోదయ విద్యాలయలో పిఎంశ్రీ పథకంలో భాగంగా శుక్రవారం మాక్ పార్లమెంట్ నిర్వహించారు. నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ కాటా రామకృష్ణయ్య మాట్లాడుతూ ఈ మాక్ పార్లమెంట్‌లో 68 మంది 8వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారన్నారు. భారత పార్లమెంటులో ఏ విధంగా పార్లమెంటు వ్యవహారాలు జరుగుతాయో అదే విధంగా పూర్తిస్థాయిలో స్పీకర్ నుండి ఎంపీల వరకు ఆకర్షణీయమైన క్యాస్ట్యూమ్స్‌తో పార్లమెంటును తలపించేలా నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమాలను విద్యార్థులు ఎంతో సమర్థవంతంగా చేశారన్నారు. పిజిటి వి.జగన్మోహన్, టిజిటి గురుగుబెల్లి పాపారావు, ఎన్‌సిసి ఆఫీసర్ సనపల సత్యనారాయణ ఎంతో కృషి చేశారన్నారు.

ప్రజలపై మోయలేని భారాలు

- హామీలను అమలు చేయని కూటమి సర్కారు
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు
- సమస్యలు వింటూ... చైతన్య పరుస్తూ..
- తాళ్లరేవులో సాగిన ప్రజా చైతన్య యాత్ర

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి, తాళ్లరేవు

ప్రజలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోయలేని భారాలు వేస్తున్నాయని, తొమ్మిది నెలల పాలనలో కూటమి ఇచ్చిన హామీలు అమలు కాలేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శించారు. స్థానిక సమస్యలపై సిపిఎం ప్రజా చైతన్య సైకిల్ యాత్ర శుక్రవారం కాకినాడలోని సుందరయ్య భవన్ వద్ద ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలను చైతన్య పరుస్తూ తమ యాత్రలు 17వరకూ జరుగుతాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఈనెల 22 నుంచి 28 వరకు వివిధ రూపాల్లో ఆందోళన చేపడతామన్నారు. అయినా ప్రభుత్వం స్పందించకపోతే ఏప్రిల్, మే నెలల్లో సమరశీల పోరాటానికి సిద్ధం అవుతామన్నారు.

సమస్యలు వింటూ.. వినతులు స్వీకరిస్తూ..

ఉదయం కాకినాడలో ప్రారంభమైన ప్రజా చైతన్య యాత్ర అక్కడ నుంచి బయలుదేరి తాళ్లరేవు మండలంలో రాత్రి వరకు జరిగింది. గురజానపల్లి, సత్తరవు చొల్లంగి, చొల్లంగిపేట, మట్లపాలెం, రాఘవేంద్రపురం, పటవల, కోరంగి, పెద్దబొడ్డు, చిన్నబొడ్డు, సీతారామపురం గ్రామాల్లో సాగిన ఈ యాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. దారి పొడవునా ప్రజలు సిపిఎం బృందానికి స్థానిక సమస్యలను ఏకరువు పెట్టారు. దళిత కాలనీలు, వెనుకబడిన ప్రాంతాల్లో ప్రజలు, నిరుద్యోగులు, రైతులు, ఉపాధి కూలీలు పలు సమస్యలపై వినతిపత్రాలు ఇచ్చారు.

కూలి రూ.130 మించి రావట్లేదు...

చొల్లంగిలోని ఎస్‌సి కాలనీకి చెందిన ఉపాధి కూలీలు పండు గంగాభవాని, నాగలక్ష్మి, పెమ్మాడ కరుణకుమారి, వెంకటేశ్వరమ్మ తదితరులు మాట్లాడారు. ఉపాధి పనుల్లో కనీస వేతనం అందట్లేదన్నారు. వేసవిలో అతి తక్కువ వేతనాలు ఇస్తున్నారని, అవి కూడా 10 వారాలుగా ఇవ్వలేదన్నారు. అడిగిన వారందరికీ పనులు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోజుకి రూ. 130 మించి కూలి రావడం లేదన్నారు. అలాగే స్థానికంగా డ్రెయినేజీలు లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని వివరించారు. ఒకే ఇంటిలో రెండు మూడు కుటుంబాలు జీవిస్తున్న పరిస్థితి ఉందన్నారు.

ఉపాధి కూలీలతో మాట్లాడుతూ...

పింఛన్లు మంజూరు చేయట్లేదు

రాఘవేంద్రపురంలో ఉన్న దళిత కాలనీలోని బృందం పర్యటించింది. ఈ సందర్భంగా స్థానికులు దోనం రాఘవ, సత్యవతి, మచ్చ చిలకమ్మ, నాగరాజు తదితరులు పలు సమస్యలను బృందానికి వివరించారు.కొత్త పింఛన్లు మంజూరు చేయట్లేదన్నారు. తాగునీటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని, బయట కొనుగోలు చేసుకోవాల్సి వస్తుందని తెలిపారు. వ్యవసాయ పనులు లేక, ఉపాధి పనులు పూర్తిస్థాయిలో కల్పించక ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ సందర్భంగా

నిరుద్యోగ యువతతో....

ఉపాధి లేదు ఉద్యోగాలు లేవు

నిరుద్యోగులు కుంకి శివ, దిమ్మల చింటూ, సిద్దు, శ్యామ్ కిషోర్ తదితరులు బృందం వద్ద తమ సమస్యలను ఏకరువు పెట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చి పది నెలలైనా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు చూపలేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వడం లేదన్నారు. ఉపాధి కోసం రాష్ట్రాలను దాటి తక్కువ జీతాలకు పనిచేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ హామీలు అమలు చేయకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వ శాఖల్లో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. కాని వాటిని భర్తీ చేయడం లేదన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా అందట్లేదన్నారు.

సైకిల్ యాత్రలో పాల్గొన్న వి.శ్రీనివాసరావు, తదితరులు

శ్రీనివాసరావు వారితో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంపై ఈ నెల 12న విజయవాడలో జరగనున్న ధర్నాకు పెద్ద ఎత్తున హాజరు కావాలన్నారు. ఈ సందర్భంగా ఆయన పలువురి విద్యుత్ బిల్లులను పరిశీలించారు. అక్కడ బిగిస్తున్న స్మార్ట్ మీటర్లను పరిశీలించారు. ప్రభుత్వం సర్దుబాటు, సర్ చార్జీల పేరుతో సామాన్యులపై బాదుడు సరికాదన్నారు. దళితులకు ఇవ్వాల్సిన ఉచిత విద్యుత్ కూడా ఇవ్వకపోవడం దారుణమన్నారు.

కౌలు రైతులను ఆదుకోవాలి

పటవలలో పలువురు కౌలు రైతులతో సిపిఎం బృందాన్ని కలిసి సమస్యలను వివరించారు. కౌలు రైతులు డేగల చిట్టిబాబు, డి.చంద్రశేఖర్, చింతా బసవయ్య, కె.సత్తిరాజు, బి.చంద్రశేఖర్, కౌలు రైతుల సంఘం రాష్ట్ర నాయకులు హరిబాబు మాట్లాడారు. ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరిస్తున్నాయన్నారు. అప్పులు చేసి పంటలను సాగు చేస్తున్నారన్నారు. గిట్టుబాటు ధర రాక, ప్రభుత్వ పథకాలు అందక అప్పుల ఊబిలో కూరుకుపోతున్నామన్నారు. మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలపై వినతిపత్రం అందివంచారు. అనంతరం పాత కోరంగిలోని ఐరన్ బ్రిడ్జిని సిపిఎం నేతలు పరిశీలించారు. ప్రజల అవసరాలను దష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు, జిల్లా నాయకులు దువ్వా శేషబాబ్జి, కెఎస్.శ్రీనివాస్, ఎం.రాజశేఖర్, పలివెల వీరబాబు, సిహెచ్.రాజకుమార్, నీలపాల సూరిబాబు, సిహెచ్.రమణి, డి.క్రాంతి కుమార్, తిరుమలశెట్టి నాగేశ్వర్రావు, కె.సింహాచలం, కె.వీరబాబు, కె.సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.


పటవలలో కౌలురైతుల సమస్యలు వింటూ...

జన ఔషధితో ఆరోగ్య సంరక్షణ

ప్రజాశక్తి-కాకినాడ

బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్

పేద, మధ్యతరగతి ప్రజల మెరుగైన ఆరోగ్య సంరక్షణలో పిఎం భారతీయ జన ఔషధీ కేంద్రం ఆధ్వర్యంలో నడిచే జన ఔషధ మందులు ఎంతగానో ఉపయోగడతాయని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కాకినాడలోని ప్రభుత్వాసుపత్రిలో జన ఔషధ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి జనరిక్ ప్రయోజనాలను హాజరైన రోగులకు, నర్సింగ్ విద్యార్థులకు, సిబ్బందికి వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ జన ఔషధ మందుల దుకాణాలలో ఉన్న మందులు తక్కువ ఖర్చుతోనే లభిస్తాయన్నారు. కేంద్రం ఆరోగ్య రంగంలో ఖర్చు తగ్గించడం కోసం దేశీయంగా ఉత్పత్తి అయ్యే ఔషధాల వినియోగాన్ని ప్రోత్సహిస్తోందని చెప్పారు. ఫార్మసీ డిగ్రీ చదువుకున్న విద్యార్థులకు జనరిక్ మందుల దుకాణం ఏర్పాటు చేసుకునేందుకు కేంద్రం ఒక పథకాన్ని ప్రవేశపెట్టిందని, దాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ దుకాణం ఏర్పాటుకు కేంద్రం రూ.ఐదు లక్షలు ఇస్తుందని, ఎస్‌సి, ఎస్‌టిలకు మరో రెండు లక్షల అదనంగా ఇస్తుందని ఎంపీ తెలిపారు. కాకినాడ ప్రభుత్వాసుపత్రిలోని జనరిక్ మందుల దుకాణం మరింత విస్తరించాలని, ఇంకా దానికి కొంత స్థలం కేటాయిస్తే మరో దుకాణం ఏర్పాటు నిమిత్తం తన ఎంపీ ల్యాండ్స్ ద్వారా నిధులను కేటాయిస్తానని చెప్పారు. ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ ఆసుపత్రిలోని, ప్రైవేట్ వైద్యులు జనరిక్ మందులను రోగులకు రాయాలని సూచించారు. అప్పుడే జనరిక్ మందులు వినియోగం పెరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జె.నరసింహ నాయక్, కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎస్ లావణ్య కుమారి, డిప్యూటీ సూపరింటెండెంట్లు ఎంపిఆర్ విఠల్, శ్రీనివాసన్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఎన్.సంధ్యారాణి, సిఎస్ఆర్ఎంఒ ఎన్.రాజకుమారి, ఎఆర్ఎంఒ యండమూరి లావణ్య పాల్గొన్నారు.

నేటి నుంచి పి4 సర్వే : కలెక్టర్

ప్రజాశక్తి-కాకినాడ

ఈ నెల 8వ తేదీ నుంచి 18 వరకు పి-4 పేరుతో ప్రభుత్వం సర్వే చేపట్టనుందని దీనికి ఆయా కుటుంబాలు స్వచ్ఛందంగా తమ వివరాలను వెల్లడించాలని, ఈ సర్వే వల్ల వారికి అందుతున్న పథకాలు ఆగవని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి తెలిపారు. శుక్రవారం కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వివేకానంద హాలులో కలెక్టర్ షాన్ మోహన్ విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సర్వేలో ప్రభుత్వ సిబ్బంది అడిగిన ప్రశ్నలకు పూర్తి సమాచారం అందించాలని కోరారు. ప్రభుత్వం, ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యంతో ఈ సర్వే చేపడుతున్నట్లు చెప్పారు. ఈ సర్వేకు సిబ్బంది ఇంటింటికీ వెళ్లి వారి నుంచి సమాచారం సేకరించి ఇంకా ఆయా కుటుంబాలకు ఏ అవసరమో ఉన్న వాటిని తెలుసుకొని ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని చెప్పారు. ఈ సర్వేకు సహకరించాలని ప్రజలను కలెక్టర్ కోరారు. ల్యాండ్ కన్వెన్షన్‌కు దరఖాస్తు చేసుకున్న వారు 21 రోజులపాటు సమయం కోసం వేచి చూడాలని అలా కాకుండా వారు ఆయా అధికారులను ఇబ్బందులు పాలు చేస్తున్నారని అందువల్ల అవినీతి జరిగే ఆస్కారం ఉందని చెప్పారు. దీనికి సంబంధించి అవినీతికి పాల్పడిన ఇద్దరు అధికారులపై చర్యలు తీసుకున్నామన్నారు. కాకినాడ నుంచి మరే ఏ ప్రాంతానికి అయినా మరో ప్రాంతం నుండి కాకినాడకు వచ్చిన లారీలను రవాణా విషయంలో అడ్డుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. కాకినాడ బీచ్‌ను రూ.3.5 కోట్లతో మరింత అభివృద్ధి చేస్తున్నామని, ఎటువంటి చెత్త ఆ ప్రదేశాల్లో వేయవద్దని సూచించారు. చెత్త వేయడం కోసం ప్రత్యేకమైన చెత్త బుట్టలు ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో అక్రమాలు జరిగినా తన 7993332244కి లోకేషన్ ద్వారా తెలపాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు.

సారా నిర్మూలనకు నవోదయం 2.0 ప్రారంభం

ప్రజాశక్తి-కాకినాడ

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, ఎస్‌పి

నాటు సారాను పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు ప్రభుత్వం నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించిందని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని వివేకానంద హాల్లో జిల్లా ఎస్‌పి బిందుమాధవ్‌తో కలిసి అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని సారా రహితంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించిందన్నారు. సారా తయారీ, విక్రయాలతో జీవనం సాగించేవారు ఇకపై ఆ పనులు మానుకోవాలని సూచించారు. నవోదయం 2.0 కార్యక్రమం ద్వారా అర్హులైన వారికి ప్రత్యామ్నాయంగా ఉపాధి పొందేలా చర్యలు చేపడతామని, సారా తయారీ, రవాణా విక్రయాలు కొనసాగించే వారిపై ఇకపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎక్కడైనా సారా తయారు చేసినా, రవాణా చేసినా, నిల్వ చేసినా, అమ్మకాలు జరిపినా 14405 టోల్‌ఫ్రీ నెంబరుకు కాల్ చేయవచ్చని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. పోలీస్, రెవెన్యూ, ఎక్సైజ్ శాఖల అధికారుల సమన్వయంతో జిల్లాలో గుర్తించిన 137 గ్రామాల్లో సభలు నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎస్‌పి బిందు మాధవ్ మాట్లాడుతూ జిల్లాలో ఏడు ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలోని 137 గ్రామాలను గుర్తించామని, ఆ గ్రామాల్లో సారా తయారు చేసే కుటుంబాలను గుర్తించి వారికి పూర్తి అవగాహన కల్పించడంతో పాటు వారికి స్వయం ఉపాధి మార్గాలను అన్వేషించాలని తెలిపారు.

ఆదిత్య యూనివర్సిటీ ఆధ్వర్యంలో టెక్ టాక్

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ డిపార్ట్మెంట్, గూగుల్ డెవలపర్ గ్రూప్స్ ఆన్ క్యాంపస్ ఆదిత్య యూనివర్సిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించినట్టు ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ టెక్ టాక్ ఆన్ 'మాస్టరింగ్ యువర్ కెరీర్ ఇన్ సాఫ్ట్వేర్ ఇండస్ట్రీ అనే కార్యక్రమానికి ప్రముఖ సంస్థ ఫ్లిప్కార్ట్ బెంగళూరుకు చెందిన సాఫ్ట్‌వేర్ డెవలపర్ కృష్ణ ప్రియాంజనం రిసోర్స్‌పర్సన్‌గా వ్యవహరించారు. మాస్టరింగ్ యువర్ కెరీర్ ఇన్ సాఫ్ట్వేర్ ఇండస్ట్రీ అనే అంశంపై ఇంజనీరింగ్ విద్యార్థులతో మాట్లాడారు. ఇటువంటి సదస్సులు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం అని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎం.వెంకటేష్ తెలిపారు. ఈ ప్రోగ్రాంలో డాక్టర్.ఎస్.రమాశ్రీ, డాక్టర్ డోలా సంజయ్ పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న జగన్మోహన్‌రావు

ఆదిత్యలో వ్యక్తిత్వ వికాసంపై వర్క్‌షాప్

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెం లోని ఆదిత్య ఫార్మసీ కాలేజీలో శుక్రవారం 'వ్యక్తిత్వ వికాసం, అధ్యయన నైపుణ్యాల'పై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో ముఖ్య అతిథిగా డాక్టర్ జగన్మోహన్ రావు హాజరై విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్, స్వీయ విశ్వాసం, సమయ నిర్వహణ, మరియు కెరీర్ ప్లానింగ్ నైపుణ్యాన్ని మెరుగు పరుచుకోవాలని సూచించారు. ఈ వర్క్‌షాప్‌ను ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవిశంకర్, ఆదిత్య ఫార్మసీ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ డి.సతీష్ కుమార్ పర్యవేక్షించారు. జి.ప్రశాంతి, గౌతమి పాల్గొన్నారు.

అన్ని రంగాల్లోనూ ఆమె...

నేడు అనేక రంగాల్లో మహిళలు అభివృద్ధి పథంలో ముందుకు వెళుతున్నారు. వ్యవసాయం నుంచి అంతరిక్షం వరకూ సకల రంగాల్లోనూ స్త్రీలు సమున్నత స్థానాల్లో విశేష కృషి చేస్తున్నారు. ఉత్పత్తి రంగంలో భాగస్వామ్యంతో మహిళా సాధికారతను సాధించేందుకు అడుగులు ముందుకు వేస్తున్నారు. సరైన అవకాశాలు ఇస్తే వారు మరింత అభివృద్ధిని సాధిస్తారనడంలో ఎలాంటి సందేహం లేదు. ఉత్పత్తిలో స్త్రీల సమాన భాగస్వామ్యంతోనే దేశం అభివృద్ధి పథంలో పురోగమిస్తుంది. చట్టసభల్లో మహిళలకు సముచిత స్థానం నేటికీ లభించడం లేదు. రిజర్వేషన్ ప్రక్రియను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నాయే తప్ప, మహిళలకు న్యాయం చేయాలనే ఆలోచనలు పాలకులకు ఉండట్లేదు. స్త్రీలు స్వాతంత్ర్యానికి అనర్హులని చెప్పే మనుధర్మాన్ని మళ్లీ తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్న శక్తులు రాజ్యమేలుతున్న కాలం ఇది. ఇలాంటి సమయంలో అన్నింటినీ అధిగమించి పలువురికి స్ఫూర్తిగా నిలిచిన కొందరి మహిళామణుల మనస్సులోని భావాలు వారి మాటల్లోనే....

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

మహిళా దినోత్సవం స్ఫూర్తిలో మరిన్ని పోరాటాలు

ఈ పోరాట దినం స్ఫూర్తిగా మరిన్ని పోరాటాలకు సిద్ధం అవ్వాలి. నేటికీ ఇక్కడ కనీసవేతనాలు అమలవ్వట్లేదు. పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు పెరిగిపోతున్నాయి. సుప్రీం కోర్టు ఆదేశాలను సైతం అమలు చేయట్లేదు. రొయ్యల పరిశ్రమల్లో ఎక్కడా సేఫ్టీ, కనీస సౌకర్యాలు లేవు. స్కీమ్ వర్కర్లకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం లేవు. మహిళలు, బాలికలపై హింస పెరిగిపోయింది. ఒంటరి మహిళలపై వేధింపులు, అవమానాలు పెరిగిపోయాయి. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక మతోన్మాదులు రెచ్చిపోయి మహిళలను వేధింపులకు గురి చేస్తున్నారు.వేతనాల పెంపు కోసం ఆశాలు పోరాటం, అంగన్‌వాడీల 42 రోజుల చారిత్రక పోరాటం మరువ లేనివి. ప్రభుత్వాలు మారినా సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు. పోరాటాలు చేయక తప్పదు.

- జి.బేబిరాణి, శ్రామిక మహిళా నాయకురాలు

మహిళా సాధికారతకు కృషి చేయాలి

మహిళలేనిదే సృష్టి లేదు , భూదేవంత సహనం కలవారు మహిళలు. మహిళలు చదువుకుంటున్న ఇంకా ఆశించిన స్థాయిలో గౌరవం పొందడం లేదు. దేశం అన్ని రంగాల్లో ప్రగతి సాధించిన, సమాజంలో ఇంకా మహిళలు వెనుకబడే ఉన్నారు. మహిళల ఆర్థికంగా నిలదొక్కుకోవాలి. మానసికంగా బలంగా ఉండి సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనాలి. అన్ని రంగాల్లో రాణించి మహిళా సాధికారత సాధించాలి. ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలి. భారతదేశంలో మహిళకు ఉన్న ఔన్నత్యాన్ని కాపాడాలి.

- ఒమ్మి బిందు మాధవి , జెడ్‌పిటిసి జగ్గంపేట.

మహిళ ఎందులోనూ తక్కువ కాదు

ప్రస్తుత సమాజంలో ఏ రంగంలోనైనా అమ్మాయిలు మగవారి కంటే ముందే ఉన్నారు. తాము ఎందులోని తక్కువ కాదని రుజువు చేస్తూనే ఉన్నారు. ప్రభుత్వం బాలికల ఉన్నతికి, అభివృద్ధికి ఎన్నో సౌకర్యాలు కల్పిస్తోంది. నేటి ఆడపిల్ల రేపటి మహిళ, దేశానికి సౌభాగ్యం ఆడపిల్లలు దేశానికి కల్పవల్లులు. మహిళలు అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమంలో మరింత వేగవంతం చేయాలి. మహిళలు సాంకేతికత రంగంలో రాణించాలి. సమాన అవకాశాలు పొందాలి. డిజిటల్ ప్రపంచంలో సురక్షితంగా ఉండాలి.

- ఎం.పూర్ణిమ సిడిపిఒ,

మహిళా చట్టాలను పక్కాగా అమలు చేయాలి

నేటికీ మహిళలు, బాలికలపై దాడులు జరుగుతూనే ఉన్నాయి. మహిళల రక్షణకు ఏర్పాటు చేసిన చట్టాలను పక్కాగా అమలు చేయాలి. పని ప్రదేశాల్లో మహిళలకు కనీస వసతులతో పాటు రక్షణ చర్యలు తీసుకునేలా చూడాలి. కూటమి సర్కారు మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్ఫూర్తితో హక్కుల కోసం, సమస్యల పరిష్కారం కోసం మహిళలు ఐక్యంగా పోరాడాలి.

- కె.వరలక్ష్మి, ఐద్వా జిల్లా కార్యదర్శి, కాకినాడ

జనసేనలో మాజీ ఎంఎల్ఎ దొరబాబు చేరిక

ప్రజాశక్తి-పిఠాపురం

వైసిపి మాజీ ఎంఎల్ఎ పెండెం దొరబాబు మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీలో చేరారు. నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలతో కలిసి పట్టణంలోని తన కార్యాలయంలో నుంచి బయలుదేరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయానికి ఆయన తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పిఠాపురం నియోజకవర్గం అభివృద్ధి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తోనే సాధ్యమన్నారు. అందుకోసమే జనసేన పార్టీలో చేరుతున్నట్టు వెల్లడించారు. 25 ఏళ్లుగా నుంచి తాను రాజకీయాల్లో ఉన్నానని, పిఠాపురం నియోజవర్గ ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసమే పాటుపడతానని హామీ ఇచ్చారు. ఆయన వెంట జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బుర్రా అనుబాబు, పిఠాపురం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కొత్తపల్లి పద్మ బుజ్జి, గొల్లప్రోలు మార్కెట్ కమిటీ చైర్మన్ మొగిలి వీర వెంకట సత్యనారాయణ, గొల్లప్రోలు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గొల్లపల్లి తిరుపతిరావు, పిఠాపురం ఎంపిపి కన్నాబత్తుల కామేశ్వరరావు, కౌన్సిలర్లు కవడి పోసయ్య, బి.ఉమామహేశ్వరి రవి, ఆర్ పావని, ఎం.లోవరాజు, సర్పంచులు నడిగట్ల చింతలరావు, కొత్తపల్లి లక్ష్మీరమణ బాబ్జీ, నెప్పల వరలక్ష్మి, కొత్తలూరి సునీత, మాదేపల్లి పార్వతి, బండి రాణి, ఉమ్మిడి మేరీ జాన్, తుమ్మల బాబు, డాక్టర్ పి.రాజేష్, బొజ్జ దొరబాబు ఉన్నారు.

దొరబాబుకు కండువా వేస్తున్న మంత్రి పవన్ కల్యాణ్

డ్రైవర్ల అక్రమ సస్పెన్షన్లు అన్యాయం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

సమావేశంలో మాట్లాడుతున్న వై.శ్రీనివాసరావు

ఆర్‌టిసికి ప్రధాన ఆదాయ వనరుగా పనిచేస్తున్న డ్రైవర్లు, కండక్టర్లను అక్రమంగా సస్పెండ్ చేయడం అన్యాయమని ఎన్ఎంయు అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక ఎన్ కన్వెన్షన్ హాల్లో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రమణ రాజు అధ్యక్షతన జరిగిన విస్తతస్థాయి సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడారు. ఏలేశ్వరం డిపోలో డ్రైవర్ ఎస్‌వి రమణను, కాకినాడ డిపోలో డ్రైవర్ ఆర్.అబ్బులును అక్రమంగా సస్పెండ్ చేశారన్నారు. ఆర్‌టిడి సర్క్యులర్ 1/2019కు వ్యతిరేకంగా అక్రమంగా సస్పెండ్ చేయడమేమిటని ప్రశ్నించారు. అధికారులు వేధింపులు ఆపాలని అక్రమంగా సస్పెండ్ చేసిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నేడు ఆదర్శ మహిళలకు సన్మానం

ప్రజాశక్తి - పెద్దాపురం

మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం విశేష సేవలు అందించిన మహిళలను సన్మానించ నున్నట్లు ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు మట్టే శ్రీనివాసరావు తెలిపారు. మట్టే సూర్య కమల, మట్టే విద్యుల్లత అధ్యక్షతన మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, తహశీల్దారు సిహెచ్.వెంకటలక్ష్మి, ఎస్‌ఐ వి.మౌనిక, చర్మవ్యాధుల నిపుణులు డాక్టర్ మట్టే స్రవంతి, ప్రభుత్వాసుపత్రి స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ రాపర్తి జగదాంబ, ఎంపిడిఒ డి.శ్రీలలిత, పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ అధ్యక్షురాలు కూనిరెడ్డి అరుణను సన్మానిస్తారన్నారు.

పేద మహిళలకు కుట్టు మిషన్ల అందజేత

ప్రజాశక్తి-కాకినాడ

ఇద్దరు పేద మహిళల జీవనోపాధికి రెడ్ కాన్వెంట్ స్టూడెంట్స్ చారిటబుల్ ట్రస్ట్ చేయూతనిచ్చింది. కాకినాడ రమణయ్య పేటకు చెందిన లత, గోకులం సెంటర్‌కు చెందిన లక్ష్మికి చేంజెస్ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పుష్ప కుమారి సహకారంతో చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బాదం బాలకృష్ణ, సభ్యుడు సీమకుర్తి పాపారావు రెండు కుట్టు మిషన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యుడు వివి రామ్ చరణ్, చేంజెస్ ప్రాజెక్ట్ మేనేజర్ భవాని, అవుట్ రీచ్ వర్కర్ సరోజ తదితరులు పాల్గొన్నారు. పేద విద్యార్థి రామ్ క్రిష్‌కు ట్రస్ట్ తరపున సైకిల్ అందించారు.

18 నుంచి వర్క్ ఫ్రం హోమ్ సర్వే

ప్రజాశక్తి - పెద్దాపురం

18 నుంచి 50 ఏళ్ల మధ్య వయస్కులందరికీ వారి నివాస ప్రాంతాలలోనే ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు ప్రభుత్వం చేపట్టిన వర్క్ ఫ్రమ్ హోమ్ సర్వే పట్టణంలో ముమ్మురంగా సాగుతోందని మున్సిపల్ కమిషనర్ కెవి.పద్మావతి తెలిపారు. ఈ సర్వే ఈనెల 15 వ తేదీ వరకూ కొనసాగుతుందన్నారు. పట్టణ పరిధిలోని 14 సచివాలయాల ద్వారా నిర్వహిస్తున్న ఈ సర్వే ఇప్పటి వరకు 25 శాతం పూర్తయిందన్నారు. హౌస్ హోల్డ్ మ్యాపింగ్‌లో పేరు ఉన్న వారికి మాత్రమే ఈ సర్వే నిర్వహిస్తారని తెలిపారు. సర్వే ద్వారా ప్రతి ఒక్కరి నైపుణ్యాలు, వారి ఉపాధి అవసరాలు గుర్తిస్తామని తెలిపారు. దీనివల్ల యువత తమ స్వగ్రామంలోనే ఉపాధి పొందేందుకు అవకాశం కలుగుతుందన్నారు.

నేరాలు ఘోరాలు

బైకులు ఢీకొని ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - తాళ్లపూడి

తాళ్లపూడి శివారు వేగేశ్వరపురం ఎత్తిపోతల పథకం వద్ద శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు వ్యక్తులు గాయాల పాలయ్యారు. ప్రైవేట్ సంస్థలో సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తున్న చిడిపి గ్రామానికి చెందిన షేక్ పీర్ సాహెబ్, లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్న బల్లిపాడు గ్రామానికి చెందిన పోనుకుమాటి నవీన్ మోటార్ సైకిల్‌పై ఎదురెదురుగా వెళ్తూ ఢీకొన్నారు. గాయపడినన ఇద్దర్నీ 108లో రాజమండ్రి తరలించారు. ఈ ప్రమాదంలో రెండు స్కూటర్లు నుజ్జునుజ్జు అయ్యాయి.

గ్యారేజీలో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి - ఆలమూరు

కారు గ్యారేజీలో అగ్నిప్రమాదం చోటు చేసుకుని రెండు కార్లు దగ్ధమైన ఘటన మండలంలోని జొన్నాడలో గురువారం అర్ధరాత్రి జరిగింది. 216(ఎ) నెంబరు గల జాతీయ రహదారి చెంతన ఉన్న కాలా సురేష్‌కు చెందిన కారు గ్యారేజీలో వెలుపల గురువారం అర్ధరాత్రి సమయంలో మంటలు చెలరేగాయి. ఆ సమయంలో వర్కర్లు ఎవరు లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. ఖరీదైన రెండు కార్లు అగ్నికి ఆహుతయ్యాయని వాటి విలువ సుమారు రూ.ఐదు లక్ష లు ఉంటుందని గ్యారేజ్ యజమాని తెలియజేశారు. విషయం తెలుసుకున్న హైవే పోలీస్ సిబ్బంది, అగ్నిమాప సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని, మంటలను అదుపు చేసి వివరాలు సేకరించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని కొత్తపల్లి గ్రామ శివారు పెట్రోల్ బంకు సమీపంలో శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. వై.రామవరం మండలం చవిటి దిబ్బల గ్రామానికి చెందిన వలల చిన్నబ్బాయి జగ్గంపేట మండలం గోవిందపురం గ్రామంలో పాఠశాలలో ఉపాధ్యాయునిఆ పనిచేస్తున్నారు. ఆర్ఎస్ విజయదుర్గ ఫారెస్ట్ డిపార్ట్మెంట్లో పనిచేస్తుంది. ఇరువురూ శుక్రవారం ఉదయం మోటర్ బైక్‌పై వెళుతుండగా కొత్తపల్లి గ్రామంలోని పెట్రోల్ బంకు దాటుతుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో వలల చిన్నబ్బాయి అక్కడికక్కడే మృతి చెందాడు. విజయదుర్గకు తీవ్ర గాయాలు కావడంతో ఆమెను చికిత్స నిమిత్తం గోకవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జరిగిన సంఘటనపై గోకవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కంటైనర్ దగ్ధం

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి జాతీయ రహదారి డైమండ్ జంక్షన్ సమీపంలో హైదరాబాద్ నుంచి అనకాపల్లికి పార్శిల్ లోడుతో వెళుతున్న లాజిస్టిక్ కంటైనర్ శుక్రవారం దగ్ధమైంది. కేబిన్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి కంటైనర్ దగ్ధమైంది. దీంతో కంటైనర్‌లోకి మంటలు వ్యాపించడంతో లోపల ఉన్న సుమారు 80 లక్షలు విలువచేసే సామాగ్రికాలి బూడిదయ్యాయి. డ్రైవర్ అప్రమత్తమై ప్రాణాలు దక్కించుకున్నాడు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలు అదుపుచేశారు. దేవరపల్లి సిఐ నాయక్, ఎస్ఐ సుబ్రహ్మణ్యం ఘటనా ప్రాంతాన్ని సందర్శించారు. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

భార్యపై చాకుతో దాడి

ప్రజాశక్తి-శంఖవరం

అన్నవరం గ్రామానికి చెందిన వివాహితపై భర్త చాకుతో విచక్షణారహితంగా దాడి చేసిన సంఘటనలో పోలీసులు నిందితుని అదుపులోకి తీసుకున్నారు. స్థానిక దళిత పేటకు చెందిన ఏమని భవాని, డి.పోలవరానికి చెందిన లోవరాజుకు ఇచ్చి కొద్దికాలం క్రితం వివాహం చేశారు. భార్యపై అనుమానంతో లోవరాజు తరచూ గొడవపడేవాడు. దీంతో భవాని అన్నవరంలో తమ పుట్టింటి వద్ద ఉంటోంది. శుక్రవారం లోవరాజు భార్య వద్దకు వచ్చి ఆమెతో గొడవపడి చాకుతో విచక్షణారహితంగా దాడి చేసి గాయపరిచాడు. స్థానికులు బాధితురాలిని చికిత్స నిమిత్తం తుని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. నిందితుని అదుపులో తీసుకున్నట్టు ఎస్ఐ హరిబాబు తెలిపారు

లారీ డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - సామర్లకోట

విజయవాడ నుంచి కాకినాడకు సరుకులు రవాణా చేస్తున్న లారీ బోల్తా పడి, డ్రైవర్‌కు తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. విజయవాడ నుంచి కాకినాడ డిమార్ట్‌కు సరుకులు రవాణా చేసే కంటైనర్ రోడ్డుకు అడ్డుగా బోల్తా పడడంతో తీవ్రగాయాలైన డ్రైవర్‌ను స్థానికులు కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కంటైనర్‌ను పోలీసులు రోడ్డుపై తొలగించారు.

ఆటో ఢీకొని యువకునికి గాయాలు

ప్రజాశక్తి -సామర్లకోట

సామర్లకోట-జి.రాగంపేట రోడ్డు జగనన్న కాలనీ వద్ద శుక్రవారం ఆటో ఢీకొని యువకునికి తీవ్ర గాయాలయ్యాయి. ఆటో జగనన్న కాలనీ నుండి మెయిన్ రోడ్డు మీదకు వస్తున్న సమయంలో సైకిల్‌పై జగనన్న కాలనీకి యువకుడు వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. లంకా పవన్ కుమార్ తలకు తీవ్ర గాయం కాగా అతనిని చికిత్స నిమిత్తం స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

శిక్షణలో మాట్లాడుతున్న సీతారామశర్మ

అభ్యుదయ రైతులకు శిక్షణ

ప్రజాశక్తి-గండేపల్లి

ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏరువాక పరిధిలోని 13 గ్రామాలకు చెందిన సర్పంచులకు, అభ్యుదయ రైతులకు శుక్రవారం శిక్షణ ఇచ్చారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం రైతులకు ఏ విధంగా పరిశోధన, విస్తరణ ద్వారా చేయూతనందిస్తుందో ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఎ.సీతారామ శర్మ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శుక్రవారం జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాకినాడ శ్రామిక మహిళా సమన్వయ కమిటీ సిఐటియు, ఐద్వా ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సదస్సు పాత బస్టాండ్ వద్దనున్న అంబేద్కర్ భవన్‌లో ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుబండి చంద్రావతి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. తొలుత బాలాజీ చెరువు సెంటర్ నుంచి అంబేద్కర్ భవన్ వరకూ ర్యాలీ నిర్వహించారు. సదస్సులో ముఖ్య అథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నరసింహ నాయక్ పాల్గొని అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు దడాల పద్మ, కోశాధికారి రమణమ్మ, ఆశాల సంఘం ఉపాధ్యక్షురాలు రాయుడు నాగలక్ష్మి, సచివాలయ ఎఎంఎం ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు నీరజ, పోస్టల్ వర్కింగ్ ఉమెన్ కన్వీనర్ పొన్నమండ అనిత కృష్ణ, శ్రామిక మహిళా నాయకురాలు షేక్ పద్మ మాట్లాడారు. సదస్సులో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దువ్వా శేషబాబ్జి, చెక్కల రాజ్‌కుమార్, కోశాధికారి మలకా రమణ, వర్కింగ్ కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ, నక్కెళ్ల శ్రీను, అంగన్వాడి సంఘం నాయకులు సునీత, లక్ష్మీ, తులసి, సుజాత, మేరీ సమాధానం, చామంతి, వీరవేణి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు భవాని, భారతి, నాగలక్ష్మి, వేణి, ఉమా, లలిత, గంగాభవనిపాల్గొన్నారు.

ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, కాకినాడ ఐడిఎ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్టు డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్.నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి మాట్లాడారు. ముఖ్యఅతిథిగా ట్రైనీ ఎఎస్‌పి సుస్మితా రామనాథన్ పాల్గొని మాట్లాడారు. అధ్యాపకులకు, విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐడిఎ మహిళా విభాగ కన్వీనర్ డాక్టర్ దీప, డాక్టర్ హరిణి, డాక్టర్ జాహ్నవి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, ఇన్‌ఛార్జి మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు, గౌరీ ప్రియ పాల్గొన్నారు.

పెద్దాపురం స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పట్టణంలో 2కె రన్ నిర్వహించారు. స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద ఈ 2కె రన్‌ను ఎంపిడిఒ డి.శ్రీలలిత ప్రారంభించారు. ఈ ప్రదర్శన మున్సిపల్ కార్యాలయం వరకూ కొనసాగింది. ఈ సందర్భంగా సిడిపిఒ జి.ఉష మాట్లాడుతూ ఆడపిల్లలను చిన్ననాటి నుంచీ రక్షించి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా ప్రోత్సహించాలన్నారు. అనంతరం మున్సిపల్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వి.మౌనిక, మెప్మా సిఎంఎం భ్రమరాంబ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు వెంకటలక్ష్మి, చంద్రకళ, ఎస్.ఉమాదేవి, వెంకట రమణమ్మ పాల్గొన్నారు.

జగ్గంపేట అంగన్‌వాడీ సెంటర్ 14లో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కృపాబాయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో సిడిపిఒ పూర్ణిమ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి మహిళా తనదైన శైలిలో ముందుకు రావాలని తెలిపారు. నేటి సమాజంలో పురుషుడితో సమానంగా స్త్రీ ప్రతి రంగంలో పని చేస్తోందన్నారు. అనంతరం గర్భిణులు, బాలింతలకు పోషకాహార కిట్లు, బాల సంజీవిని కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సునీత, సచివాలయం 2 వెల్ఫేర్ అసిస్టెంట్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

తుని రాజా గ్రౌండ్‌లో తుని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పట్టణం, మారుమూల గ్రామాలకు చెందిన సుమారు 80 మందికిపైగా ఈ పోటీల్లో పాల్గొన్నారు. ప్రథమ బహుమతిగా రూ.10,000, ద్వితీయ బహుమతిగా రూ.5000, తృతీయ బహుమతిగా రూ.3000 విజేతలకు అందజేస్తామని తుని ప్రెస్ క్లబ్ ప్రతినిధులు బోడపాటి ప్రవీణ్ చక్రవర్తి, దేవరపు అర్జున్, లోవరాజు, సాగర్, ప్రసాద్, నానాజీ, చిన్న, ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు తెలిపారు.

సామర్లకోట మహిళల సంక్షేమ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. స్థానిక టిటిడిసిలో డిఆర్‌డిఎ పీడీ ఎ.శ్రీనివాసరావు అధ్యక్షతన వేడుకల్లో ఎంఎల్ఎ చినరాజప్ప పాల్గొన్నారు. 114 మంది మహిళలను ఘనంగా సత్కరించారు. మహిళా సంఘాలకు ఆటలు, పాటల పోటీలు నిర్వహించారు. జిల్లా పరిధిలో 558 మహిళా సంఘాలకు రూ.100 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలకు సంబంధించి మెగా చెక్కును ఎంఎల్ఎ చినరాజప్ప అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ ఎపిడి ఎంఎం.జిలానీ, డిపిఎంలు టి.బాబూరావు, వివిఆర్ రాయ్, భరత్, రామ్, కేశవ్, వెంకటేశ్వరరావు, స్త్రీ నిధి ఎజిఎం చిట్టిబాబు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు జె.ధనలక్ష్మి, కార్యదర్శి నాంచారమ్మ, కోశాధికారి కె.రమణమ్మ పాల్గొన్నారు. స్థానిక స్టేట్ బ్యాంక్ బ్రాంచ్‌లో మహిళా ఖాతాదారులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. కాకినాడ విజన్ ఆసుపత్రికి చెందిన చెందిన ప్రఖ్యాత గైనకలాజిస్ట్ డాక్టర్ రజని కొచ్చేర సాయంతో శుక్రవారం సిబ్బందితో కలిసి ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు వంద మంది మహిళా ఖాతాదారులు పాల్గొన్నారు. మహిళలు తీసుకోవాల్సిన ఆరోగ్యపరమైన జాగ్రత్తలపై వైద్యులు రజని సూచనలు అందించారు. ఎస్‌బిఐ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ వివి.సీతారామయ్య, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

గండేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి చలగళ్ల దొరబాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సృష్టికి మూలం స్త్రీ అని, ప్రతి మహిళా అత్యున్నతమైన స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. ఎంపిడిఒ నాతి బుజ్జి మాట్లాడుతూ ప్రతి స్త్రీ అత్యుత్తమైన స్థాయికి ఎదగాలని, కుటుంబంలో ప్రధాన పాత్ర వహిస్తూ అందరి మన్ననలూ పొందుతూ గొప్ప స్త్రీగా పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎఒ కర్రి చంద్రరావు, ఇఒపిఆర్‌డి కట్టా చంద్రశేఖర్, ఐసిడిఎస్ సిడిపిఒ ఎం.పూర్ణిమ, ఎపిఒ ఆర్.గంగాభవాని, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగపార్వతి పాల్గొన్నారు.

కరప నడకుదురు పంచాయతీలో మహిళా శానిటరీ వర్కర్లను పాఠశాల హెచ్ఎం వాకాడ వెంకటరమణ ఘనంగా సన్మానించారు. మూడే రాజమ్మ, రాఘవమ్మ, జానకమ్మలను సత్కరించి మెమెంటోలు అందించారు.

పిఠాపురం కత్తులగూడెంలో అంబేద్కర్ విగ్రహానికి శ్రామిక మహిళలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రామిక మహిళలను డాక్టర్ లక్ష్మి సన్మానించారు. మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ నాయకులు ఎన్.సూర్యనారాయణ మాట్లాడారు. శ్రామిక మహిళల జీవితాలలో వెలుగులు నిండాలంటే మద్యం, మాదక ద్రవ్యాలు నిషేధమే మార్గ అన్నారు.కరణం విశ్వనాథం, గీసాల తారక రామ్, పాస్టర్ ఎలీషా పాల్గొన్నారు. వైసిపి కార్యాలయంలో మాజీ ఎంపీ వంగా గీత ఆధ్వర్యంలో వర్దినీడి సుజాత అధ్యక్షతన ఉత్సవాలు నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ గండేపల్లి సూర్యవతి, వైస్ వైస్ చైర్‌పర్సన్ పచ్చిమళ్ల జ్యోతి పాల్గొన్నారు.

కాకినాడలో ర్యాలీ నిర్వహిస్తున్న మహిళా సంఘాల నాయకులు

సామర్లకోటలో చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ చినరాజప్ప

పెద్దాపురంలో 2 కె రన్ నిర్వహిస్తున్న ఐసిడిఎస్ అధికారులు

జగ్గంపేటలో పోషకాహార కిట్లు అందజేస్తున్న సిడిపిఒ పూర్ణిమ

మహారాజశ్రీ 2వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

O.S. No. 727/2023

Between:

Kandakatla Veera Venkata Lakshmi, W/o. Shiva Shankar, Hindu, aged 40 years, D.No. 35-10-3, Mangalavarapu peta, Rajamahendravaram. ***...Plaintiff***

AND

Geddam Raja Reddy, W/o. Malla Reddy, Hindu, aged 62 years, Business, D.No. 36-13-2/3, Adireddyvari Veedhi, Near Velamala Ramalayam, Innispeta, Rajamahendravaram. ***...Defendant***

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 26-3-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి **ఎస్.కుమార్**
07-3-2025 అడ్వకేట్స్, రాజమండ్రి

CHANGE OF NAME

I, **BONI JASHUVA RATNAM**, S/o. Boni Diva Sadguna Rao, R/o. D.No.2-52-21, Srinagar, Kakinada - 533 003, Kakinada District, A.P., have changed my name from **Boni Jashuva Ratnam** (old Name) to **BONI JASHUVA** (new Name). This is for all purposes.

ఒరిజినల్ దస్తావేజు పోయినది

దాసరి శ్రీలక్ష్మి, W/o. రామకృష్ణ, డో.నెం. 86-1-5-1, జె.ఎన్.రోడ్డు, మంతెన గార్డెన్స్, రాజమహేంద్రవరం, తూ॥గో॥జిల్లాలో నివసిస్తున్న నా యొక్క **ఒరిజినల్ దస్తావేజు నెం. 8564/2014, Dt. 14-07-2014,** కడియం సబ్ రిజిష్టర్ వారి ఆఫీసులో రిజిష్టర్ కాబడిన ఒరిజినల్ దస్తావేజు **ది. 01-3-2025వ తేదీన** కడియం సబ్‌రిజిష్టర్ ఆఫీసు నుండి ధవళేశ్వరం వస్తుండగా ధవళేశ్వరం బస్టాండ్ ఏరియా వద్ద పడిపోయినది. ఎంత వెతికిన కనిపించలేదు. కనుక ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్‌కి తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను.

దాసరి శ్రీలక్ష్మి
డో.నెం. 86-1-5-1, జె.ఎన్.రోడ్డు
మంతెన గార్డెన్స్, రాజమహేంద్రవరం
తూ॥గో॥జిల్లా, సెల్: 93936 92323

పాస్‌పోర్టు పడిపోయినది

కడియాల దుర్గాప్రసాద్, తండ్రి: నరసింహారావు అను నేను కాకినాడ జిల్లా, జగ్గంపేట మండలం, మల్లిశాల గ్రామ కాపురస్తుడిని. నా పాస్‌పోర్టు IND B0436869 నంబర్ కలిగిన పాస్‌పోర్టు మల్లిశాల నుంచి జగ్గంపేట వస్తుండగా మార్గ మధ్యలో పడిపోయినది. ఎవరికైనా దొరికిన ఎడల ఈక్రింది నంబర్‌ను సంప్రదించగలరు.

కడియాల దుర్గాప్రసాద్
మల్లిశాల గ్రామం, జగ్గంపేట మండలం
కాకినాడ జిల్లా
సెల్: 93988 01412

గౌరవ ఆం.ప్ర. రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్, విజయవాడ.

I.A. No. 408/2024 in F.A. No. 207/2024

బిట్వీన్:
కాజ పద్మ ...పిటీషనర్ / అప్పిలెంట్
మరియు
రామయ్య వేణు మరియు ఇతరులు ... ప్రతివాదులు

ఆర్1 : మొదటి ప్రతివాది :

రామయ్య వేణు, తండ్రి : రామయ్య, మేనేజింగ్ డైరెక్టర్ కమ్ బిల్డర్, రాఖీ అవెన్యూస్ ప్రైవేట్ లిమిటెడ్, డోర్ నెం.73-22-4ఎ, ప్లాట్ నెం.28, గెయిల్ ఆఫీసు వెనుక సందు, బి.కె.నగర్, ఎ.వి. అప్పారావు రోడ్డు, రాజమహేంద్రవరం-533103, తూర్పుగోదావరి జిల్లా.

ఆర్2 రెండవప్రతివాది :

రాఖీ అవెన్యూస్ ప్రైవేట్ లిమిటెడ్,
రిప్ బై ఇట్స్ మేనేజింగ్ డైరెక్టర్ కమ్ బిల్డర్,
రామయ్య వేణు, డోర్ నెం.73-22-4ఎ, ప్లాట్ నెం.28, గెయిల్ ఆఫీసు వెనుక సందు, బి.కె.నగర్, ఎ.వి. అప్పారావు రోడ్డు, రాజమహేంద్రవరం-533103, తూర్పుగోదావరి జిల్లా.

గౌరవ శ్రీ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్ వారి ఉత్తర్వులు తేది 21-1-2025 ప్రకారం పైన తెలిపిన ప్రతివాదులకు ఈ విధంగా తెలియ జేయటమైనది. వాయిదాతేది : 12-3-2025న పైన తెలిపిన ప్రతివాదులు ప్రత్యక్షంగా గానీ, తమ న్యాయవాదుల ద్వారా గానీ శ్రీ కమీషన్ వారి ముందు ఉదయం 10-30 గం.లకు హాజరు కాగలరని, లేనిచో పరోక్షంగా తీర్మానించబడునని తెలియజేయుచున్నాము.

స్థలం:రాజమహేంద్రవరం, ఇట్లు
తేది : 7-3-2025 **కూశెట్టి శివప్రసాద్,**
ముద్దాడ సత్యనారాయణ,
పిటీషనరు తరపు న్యాయవాదులు
విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా.
సెల్ : 9885416001.

యానాం వార్తలు

ఆందోళన చేస్తున్న పార్టీల నాయకులు, కార్యకర్తలు

డంపింగ్ యార్డ్ సమస్యపై ఆందోళన

ప్రజాశక్తి - యానాం

డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్, సిపిఎం, విసికె తదితర పార్టీల నాయకులు స్థానిక ప్రాంతీయ పరిపాలనాధికారి కార్యాలయం వద్ద శుక్రవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అర్ధాని దినేష్ మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణ సరిగా లేక ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని స్థానిక ప్రజా ప్రతినిధులు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, పుదుచ్చేరి ప్రభుత్వం ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కష్ణారావుకు అవేమీ పట్టడం లేదన్నారు. ప్రజలకు ఇబ్బంది లేని ప్రదేశానికి డంపింగ్ యార్డ్‌ను తరలించాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు కాటంశెట్టి రామ్మూర్తి మాట్లాడుతూ పారిశుధ్యంపై రాజకీయం చేస్తున్నారని, రాజకీయ ప్రయోజనాలకు ప్రజలను వాడుకుంటున్నారన్నారు. తక్షణమే డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిపిఎం యానాం కార్యదర్శి జి.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ సేకరించిన చెత్తను డంప్ చేయడానికి స్థలం చూపించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, కానీ ఇప్పటివరకు స్థలం చూపించ లేదని విమర్శించారు. అనంతరం ఆర్ఎఒ మునిస్వామికి వినతిపత్రం అందించారు. మెల్లం చిన్న, విళ్ల చిన్ని, చెక్కల అరుణ్ కుమార్, శ్రీమంతుల శ్రీధర్, పైడికొండల రాజాబాబు, సబ్బతి రాంబాబు, కె.మధుబాబు, టి.శ్రీనివాసరావు, కె.జయరాజ్, గణేష్ పాల్గొన్నారు.

ఉద్యోగులను సత్కరిస్తున్న సుధాకర్, గోపి,శ్రీనివాస్

ఘనంగా మహిళా దినోత్సవం

ప్రజాశక్తి - యానాం

యానాం నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని స్థానిక మదర్ థెరిసా నర్సింగ్ కాలేజీలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎన్ఎస్ఎస్ రీజినల్ కో ఆర్డినేటర్ చింతపల్లి కృష్ణ సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగినులు ఉషారాణి, కృష్ణకుమారి, మంగతాయారును సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధికారి తిర్రి గోపి, కాలేజి ప్రిన్సిపల్ కనకాల శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

మిల్క్ బాయిలర్స్‌కు సిఐటియు మద్దతు

ప్రజాశక్తి - యానాం

జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తూ మిల్క్ బాయిలర్స్ చేపట్టిన నిరసన శుక్రవారం నాలుగో రోజుకు చేరింది. వీరికి సిఐటియు జిల్లా అధ్యక్షుడు జి.దుర్గాప్రసాద్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 23 ఏళ్ల నుంచి వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో మిల్క్ బాయిలర్స్‌గా పని చేస్తున్న వందలాదిమంది సిబ్బందికి రూ.10 వేలు నుంచి రూ.18 వేలు వేతనం పెంచుతానని ముఖ్యమంత్రి రంగసామి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు కాటంశెట్టి రామ్మూర్తి, మల్లాడి సత్తిబాబు, అర్ధాని దినేష్, మెల్లం చిన్న, బీర స్వామి, దవులూరి పతి, చెక్కల అరుణ్ కుమార్ మద్దతు తెలిపారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపిపి

గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

మండలంలోని సిరిపురం, పేరవరం గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులకు ఎంపిపి గొల్లపల్లి బుజ్జి శ్రీకారం చుట్టారు. ఈ మేరకు ఆయన శుక్రవారం సిరిపురంలో సిసి రోడ్లు, డ్రైనేజ్, కమ్యూనిటీ హాల్, పేరవరంలో సిసి రోడ్లకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు చిక్కాల రాజేశ్వరి, సాదే లోవరాజు, ఎంపిటిసి కొప్పుల బాబ్జి, టిడిపి నాయకులు చిక్కాల లక్ష్మణరావు, పీతల నూకరాజు, వనుం మంగ, కూటమి నాయకులు, అధికారులు ఉన్నారు.

ముద్రగడ గిరిబాబును కలిసిన గ్రామస్తులు

ప్రజలకు తోడుగా ఉంటా...

ప్రజాశక్తి-కిర్లంపూడి

ప్రజలకు ఏ సమస్య వచ్చినా తోడుగా ఉంటానని వైసిపి నియోజకవర్గ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. కిర్లంపూడిలోని ముద్రగడ నివాసంలో పలువురు గ్రామస్తులు, మహిళలు ముద్రగడ గిరిబాబును మర్యాద పూర్వకంగా కలిశారు. గిరిబాబు మాట్లాడుతూ రాజకీయంగా కొన్ని దశాబ్దాల కాలం నుండి తమను ఆదరించినందుకు తమ కుటుంబం ఎప్పుడూ రుణపడి ఉంటుందని గిరిబాబు అన్నారు. నియోజకవర్గంలో ఉన్న ప్రజలకు ఎల్లప్పుడు ఏ కష్టం వచ్చినా తన తండ్రి ముద్రగడ పద్మనాభం, తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

10న పెద్దాపురం కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఈ నెల 10వ తేదీ ఉదయం 11 గంటలకు ప్రారంభం అవుతుందని మున్సిపల్ కమిషనర్ కెవి.పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో అజెండాలోని 77 అంశాలపై చర్చ జరుగుతుందన్నారు. ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది సకాలంలో హాజరుకావాలని ఆమె కోరారు.

ఎపిడబ్ల్యుజెఎఫ్ డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి - రావులపాలెం

స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా నాయకులు బంగారాజు ఆధ్వర్యంలో శుక్రవారం ఎంఎల్ఎ బండారు సత్యానందరావు ఎపిడబ్ల్యుజెఎఫ్ డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫెడరేషన్ సమాజానికి మంచి సందేశాన్ని అందిస్తుందని అభినందించారు. ఆకుల రామకృష్ణ, డిస్ట్రిబ్యూటర్ కమిటీ వైస్ ఛైర్మన్ కరుటూరి నరసింహరావు, ముదునూరి వెంకటరాజు, పట్టాభి రామారావు పాల్గొన్నారు.

టిడిపిలోకి వైస్ చైర్‌పర్సన్ రమాదేవి

ప్రజాశక్తి-తుని

వైసిపి చెందిన తుని పట్టణ వైస్ చైర్మన్ కుచ్చర్లపాటి రమాదేవి శుక్రవారం మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. రమాదేవి మాట్లాడుతూ మున్సిపాలిటీని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతోనే పార్టీ మారుతున్నట్లు తెలిపారు. యనమల రాజేష్, చింతంనీడి అబ్బాయి, మోతుకూరి వెంకటేష్, సుర్ల లోవరాజు, శ్రీనివాసరాజు, లక్ష్మణరావు, దొంతంశెట్టి మల్లిబాబు, నార్ల రత్నాజీ, అరిగెల నర్సింహమూర్తి చోడ్రాజు చిరంజీవి రాజు తదితరులు పాల్గొన్నారు.

MUNICIPAL CORPORATION, RAJAMAHENDRAVARAM

e-Procurement Tender Notice dt. 06-03-2025

Tender Notice No. 212, 213, 214 & 224/MCR/General/2024-25 with total EC Value of Rs. 65,74,199/-

Name of the Scheme	General Funds	General Funds
No. of Works	02 Works	02 Works
Bid Document download starting date	05-03-2025 at 10.00 P.M	06-03-2025 at 10.00 A.M
Bid Document download end date	20-03-2025 at 2.00 P.M	20-03-2025 at 2.00 P.M
Last date and Time for receipt of Bids	20-03-2025 at 2.30 P.M	20-03-2025 at 2.30 P.M
Commercial Bid Opening date	20-03-2025 at 3.00 P.M	20-03-2025 at 3.00 P.M

Name & Address of the Concerned Officer Commissioner, Municipal Corporation, Rajamahendravaram.
Further details can be seen @ e-procurement market place at www.tender.apeprocurement.gov.in

Sd/- **KETAN GARG**, IAS.,
Commissioner, Municipal Corporation, Rajamahendravaram

పురపాలక సంఘ కార్యాలయం, కొవ్వూరు

ఆర్.ఒ.సి. నెం. 5(1)/2025/ఇ1 తేది.07-03-2025

ఇ-ప్రొక్యూరుమెంట్ టెండరు నోటీసు

కొవ్వూరు పురపాలక సంఘ సాధారణ నిధులు మరియు 15వ ఆర్థిక సంఘ నిధులతో మొత్తము రూ. 75.37 లక్షల విలువ గల (8) పనులను చేయుటకు టెండర్లను ఇ-ప్రొక్యూరుమెంట్ ప్లాట్ ఫామ్ ద్వారా ప్రకటించబడినది. వివరములకు http://tender.e-procurement.gov.in దర్శించండి.

1) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ మొదలు : తేది.07-03-2025 సాయంత్రం గం॥ 5.00 నుండి
2) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ ముగింపు : తేది.24-03-2025 సాయంత్రం గం॥ 4.00లకు
3) టెండర్లు దాఖలు చేయుటకు ముగింపు : తేది.24-03-2025 సాయంత్రం గం॥ 4.30 వరకు
4) టెండర్లు తెరచుట : తేది.24-03-2025 సాయంత్రం గం॥ 5.00 నుండి

సం/- **టి.నాగేంద్రకుమార్**
కమిషనర్, కొవ్వూరు పురపాలక సంఘము

సామర్లకోట పురపాలక సంఘం
ఇంజినీరింగ్ విభాగము

ఆర్.ఒ.సి. నెం. 728/2020-ఇ1 తేది: 05-03-2025

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు

సామర్లకోట పురపాలక సంఘం 15వ ఆర్థిక సంఘం నిధులు ఇ.సి.వి. 76.41 లక్షలతో 14 పనులు, జనరల్ నిధులతో ఇ.సి.వి. రూ. 24.33 లక్షలతో 7 పనులను చేయుటకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ పద్ధతిని ఆన్లైన్ ద్వారా టెండర్లు కోరబడుచున్నవి.

1. షెడ్యూల్ డౌన్ లోడింగ్ ప్రారంభ తేది : ది. 06-03-2025 ఉదయం గం॥ 10.30 ల నుండి
2. టెండర్లు స్వీకరించుటకు ముగింపు తేది : ది. 20-03-2025 ఉదయం గం॥ 10.30ల వరకు

తదుపరి వివరముల కొరకు www.tender.apeprocurement.gov.in నందు 'e' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ వెబ్‌సైట్ నందు పొందవచ్చు.

సం/- **కమిషనరు**
సామర్లకోట పురపాలక సంఘం

మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
8 March WOMAN'S DAY
ఈ సమాజంలో ప్రతి మహిళ శక్తివంతమైన వారిగా ఎదగాలని మనసారా కోరుకుంటూ... మహిళలందరికీ ఇవే మా హృదయపూర్వక మహిళా దినోత్సవ శుభాకాంక్షలు...



ఎ.గజలక్ష్మి గారు
ఇన్‌ఛార్జ్ సి.డి.పి.ఒ.,
కొత్తపేట

జి.నాగ సత్యవేణి
ICDS సూపర్‌వైజర్, ఊబలంక సెక్టార్

వై.హిమశ్రీ
ICDS సూపర్‌వైజర్, రావులపాలెం సెక్టార్

షేక్ ఫాతిమా బీబీ
ICDS సూపర్‌వైజర్, గోపాలపురం సెక్టార్